తొవ్వ ప్రాంతీయం , జాతీయం
WWW.THOVVA NEWS.COM

# పొలిటిక్స్ పక్కా చేస్తా.

## ఆడబిడ్డలు రాజకీయం చేస్తే ఎలా ఉంటుందో చూపిస్తా

**కేసీఆర్ గారు తండ్రిగా పిలిస్తే వెళ్తాను. రాజకీయంగా వెళ్లే పరిస్థితి ఇక లేదు**

**మహిళ అంటే అబల కాదు సబల అని నిరూపించిన రాణి రుద్రమ గడ్డ**

**వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భవనాన్ని రూ.11 వందల కోట్ల నుంచి రూ.17 వందల కోట్లకు పెంచారు హరీష్ కంపెనీ కి ఇచ్చారు**



తొవ్వ ,ప్రతినిధి ,నవంబర్ 09:

పొలిటిక్స్ పక్కా చేస్తా. ఆడబిడ్డలు రాజకీయం చేస్తే ఎలా ఉంటుందో చూపిస్తా కేసీఆర్ గారు తండ్రిగా పిలిస్తే వెళ్తాను. రాజకీయంగా వెళ్లే పరిస్థితి ఇక లేదు కానీ దానికి ఇంకా సమయం ఉంది. ఇప్పుడు ప్రజల సమస్యలపైనే పోరాటం లాస్ట్ ఇయర్ మాత్రమే రాజకీయాలు చేయాలి. మిగతా నాలుగేళ్లు అభివృద్ధి జరగాలిపాలక పక్షం, ప్రతిపక్షం పనిచేయటం లేదు. ప్రభుత్వాన్ని అడిగే పని జాగృతి చేస్తోందని జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు , ఆదివారం జనంబాట రెండవ రోజు వరంగల్ నగరం లో జరిగింది ముందుగా జాగృతి నాయకులతో కలిసి వరంగల్ కేంద్రంలోని భద్రకాళి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన విలేకరుల ఇష్టాగోష్టిలో మాట్లాడుతూ కేసీఆర్ గారు తండ్రిగా పిలిస్తే వెళ్తాను. రాజకీయంగా వెళ్లే పరిస్థితి ఇక లేదని బీఆర్ఎస్ లో నన్ను ప్రోటోకాల్ పేరుతో నిజామాబాద్ కే కట్టడి చేశారు టీచర్ ను ట్రాన్స్ ఫర్ చేసుకునే పరిస్థితి లేకుండే. ఇంక అవినీతి ఎక్కడ చేస్తాను? వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భవనాన్ని రూ.11 వందల కోట్ల నుంచి రూ.17 వందల కోట్లకు పెంచారు

ఒక బినామీ కంపెనీకి పనులు ఇచ్చారు. అది హరీష్ రావు బినామీ కంపెనీ దానిపై విజిలెన్స్ విచారణ వేసిన ప్రభుత్వం ఎందుకు నివేదిక తెప్పించుకొని చర్యలు తీసుకోవటం లేదు? తెచ్చుకున్న తెలంగాణ కొందరి తెలంగాణ కాకుండా అందరి తెలంగాణ కావాలి.

అసమానతలు లేని తెలంగాణ కావాలన్నదే నా లక్ష్యం. విద్య, వైద్యం విషయంలో తెలంగాణ ప్రజలు గుండె మీద చేయి వేసుకొని నిద్ర పోయే పరిస్థితి ఉండాలి. మహిళలు, విద్యార్థులు, యువతకు రాజకీయాల్లో అవకాశాలు రావాలని . స్టూడెంట్ యూనియన్ ఎన్నికలు మళ్లీ మొదలు పెట్టాలన్నారు అలాంటప్పుడే కొత్త నాయకత్వం వస్తుంది. లేదంటే పొలిటిషియన్పిల్లలు, వాళ్ల చుట్టాలే రాజకీయాల్లోకి వస్తున్నారు. కొత్త నాయకత్వానికి అవకాశం ఇవ్వాలి.నాలో ప్రశ్నించే తత్వం మారలేదు. ఇవ్వాళ రాష్ట్రంలో పాలక పక్షం, ప్రతిపక్షం జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బిజీగా ఉంది. ప్రజల తరపున అడిగేటోళ్లు లేరు. అందుకు మేము ఆ పని చేస్తున్నాం.

స్థానిక ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు మొదటి అడుగు మాత్రమే. 20 ఏళ్లు బీఆర్ఎస్ లో పనిచేస్తే నన్ను అవమానకరంగా బయటకు పంపించారు. కనీసం నాకు షోకాజ్ నోటీసు కూడా ఇవ్వలేదు.

నేను తెలంగాణ బిడ్డనే. ఆకలినైనా తట్టుకుంటా. అవమానాన్ని మాత్రం తట్టుకోను. కేసీఆర్ గారు తండ్రిగా పిలిస్తే వెళ్తాను. కానీ పొలిటకల్ గా మాత్రం వెళ్లాను. పొలిటికల్ పిలిస్తే వెళ్లే పరిస్థితి దాటి పోయింది. పొలిటికల్ గా బీఆర్ఎస్ తో నాకు ఎలాంటి సంబంధం లేదు.

విప్లవాత్మక మార్పు జరిగినప్పుడు కొంతమంది నష్టం జరగవచ్చు. నన్ను బీఆర్ఎస్ సస్పెండ్ చేసిన తర్వాత ప్రజల కోసం పనిచేయాలని నిర్ణయించుకున్నాను. నేను ఇప్పుడే రాజకీయం చేయాలనుకోవటం లేదు. సమస్యలపైనే పోరాటం చేస్తాను. లాస్ట్ ఇయర్ రాజకీయం చేస్తాం. ఆడపిల్లలు రాజకీయం చేస్తే ఎలా ఉంటుందో అప్పుడు చూపిస్తా. పొలిటిక్స్ పక్కా చేస్తా. ఆడబిడ్డలు రాజకీయం చేస్తే ఎలా ఉంటుందో చూపిస్తా.కానీ దానికి ఇంకా సమయం ఉంది. ఇప్పుడు ప్రజల సమస్యలపైనే పోరాటం. తెలంగాణ ఉద్యమంలో వరంగల్ జిల్లా పాత్ర మరవలేనిది. ఉద్యమానికి ఎంతో స్ఫూర్తినిచ్చిన జిల్లా. వరంగల్ అనగానే నాకు ప్రొఫెసర్ జయశంకర్ సార్ గుర్తుకు వస్తారు.

మా జాగృతి సంస్థకు ఆయన స్ఫూర్తి. మాకు మార్గదర్శనం చేసిన వారు. తెలంగాణ వ్యక్తులు రాజులకు, రాజ్యాలకు భయపడరు.

బమ్మెర పోతన గారు అప్పటి రాజు రాజరాజనరేంద్రుడికి తాను రాసిన వాటిని అంకితమివ్వాలంటే అందుకు ససేమిరా అన్నారు.

మహిళ అంటే అబల కాదు సబల అని నిరూపించిన రాణి రుద్రమ గడ్డ ఇది. సమ్మక్క, సారలమ్మ ల గురించి కచ్చితంగా మాట్లాడుకోవాలి. మా పర్యటన ములుగు జిల్లాకు వెళ్లేసరికి సమ్మక్క, సారలమ్మ జాతర జరుగుతుంది. దాశరథి గారు పుట్టిన జిల్లా వరంగల్. ఎంతో ప్రాముఖ్యత కలిగిన ప్రదేశం ఇది. అలాంటి ఈ ప్రాంతానికి వస్తు వస్తూనే సమ్మయ్య నగర్ లో వరద బాధితులను %ౌ%11 వందల కోట్ల ఎజీఎం హాస్పిటల్ ను 1700 కోట్ల అంచనాలు పెంచారు. వీటిపైన మీడియా విశ్లేషణలు చేస్తూ వార్తలు రాయాలి.

ఆదిలాబాద్ లో కూడా చనాఖా- కొరటా 3 వందల కోట్ల నుంచి 2 వేల కోట్లకు పెరిగింది.బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి అవినీతికి నేను పాల్పడలేదు. నాకు డబ్బు మీద ఆశ లేదు. నాకు బీఆర్ఎస్ లో ఎవరితోనూ పంచాయితీ లేదు. కుటుంబం నుంచి నన్ను బయటపడేశారు. నేను చెప్పేది చెప్పాను. నన్ను ఎందుకు సస్పెండ్ చేశారో ఇప్పటికీ వరకు బీఆర్ఎస్ నుంచి జవాబు లేదు.



# ఖమ్మంలో డిసెంబర్ 26న జరిపే సిపిఐ శతాబ్ది సభను జయప్రదం చేయండి

**శతాబ్ది సభ జయప్రదానికై రాష్ట్రవ్యాప్తంగా 3 మూడు బస్సు జాతాలు**

**సిపిఐ జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు**

**మహబూబాబాద్ జిల్లాలో నవంబర్ 20,21న బస్సు జాతాను జయప్రదం చేయండి**

తొవ్వ, నెల్లికుదురు, నవంబర్ 09



నేడు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహబూబాద్ జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశం పెరుగు కుమార్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఖమ్మం లో డిసెంబర్ 26న సిపిఐ 100 ఏళ్ల పండుగ ( సిపిఐ శతాబ్ది సభ ) జయప్రదం చేయాలన్నారు 5 లక్షల మందితో ఖమ్మం జిల్లా కేంద్రంలో డిసెంబర్ 26న పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని తెలిపారు శతాబ్ది సభకు 40 దేశాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు దేశవ్యాప్తంగా సిపిఐ శ్రేణులు హాజరవుతున్నారన్నారు ఈ సభను జయప్రదం చేయాలని కార్యకర్తలకు కోరారు డిసెంబర్ 26న జరిగే సిపిఐ శతాబ్ది సభకు జయప్రదానికై మూడు బస్సు జాతాలు నిర్వహిస్తున్నామని జయప్రదం చేయాలన్నారు మహబూబాబాద్ జిల్లాకు ఈ జాత నవంబర్ 21 22 తేదీలలో వస్తుందన్నారు వందలాది వేలాదిగా ఈ జాతాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ దేశంలో సమ సమాజ నిర్మాణం కోసం గత ఉందేలుగా సిపిఐ పోరాడిందన్నారు దేశంలో ఒక్క సీపీఐ పార్టీకి మాత్రమే వందేళ్ల చరిత్ర ఉందన్నారు నాటి నుండి నేటి వరకు పేద ప్రజల పక్షాన పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా ఉద్యమాలు సలుపుతూ ఎప్పటికప్పుడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలు ఉంచుతూ నిత్యం ప్రజల పక్షాన ఉద్యమిస్తున్నామన్నారు దేశంలో డిసెంబర్ 26న జరిగే భారీ సభతో చరిత్ర లిఖించబోతున్నామని డిసెంబర్ 26న సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజని ఈ ప్రాంతం నుంచి వేలాదిగా కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి అజయ్ సారధి రెడ్డి నల్లు సుధాకర్ రెడ్డి, కట్టెబోయిన శ్రీనివాస్, పెరుగు కుమార్, రేశ పల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న మామిండ్ల సాంబలక్ష్మి, వరిపల్లి వెంకన్న, కరణం రాజన్న, చొప్పరి శేఖర్ బందు మహేందర్, జంపాల వెంకన్న, సారిక శ్రీనివాస్, వీరవెల్లి రవి వెలుగు శ్రావణ్ వెలుగు శ్రవణ్ ఎండి ఫాతిమా మేక వీరన్న మాలోతు రవీందర్ బానోతు లింగ్యా నాయక్ కొమ్ము నారాయణ తూటీ వెంకటరెడ్డి, చిర సత్యనారాయణ, అజ్మీర వేణు, జలగం ప్రవీణ్, ఆబోతు అశోక్ వంకాయలపాటి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## భార్యపై అనుమానంతో..

# క్రికెట్ బ్యాట్ తో కొట్టి చంపిన భర్త సంగారెడ్డి జిల్లాలో ఘటన



తొవ్వ సంగారెడ్డి ,నవంబర్ 10:

భార్యపై అనుమానంతో భర్త ఆమెను బ్యాట్తో కొట్టి హత్య చేశాడు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ నరేశ్ కథనం ప్రకారం.. ఏపీలోని గుంటూరు జిల్లా బీత పూడికి చెందిన వెంకట బ్రహ్మయ్య, కృష్ణవేణి భార్యా భర్తలు. మూడేళ్ల క్రితం ఇక్కడికి వచ్చి అమీన్పూర్ కేఎస్ఆ రనగర్ కాలనీలోని విష్ణుప్రియ ఎన్ క్లేవ్ అపార్ట్మెంట్లో నివాసం ఉంటున్నారు. గుంటూరు నుంచి వచ్చాక తొలుత వీరు హైదరాబాద్లో నివాసం ఉండగా గత మూడు సంవత్సరాల నుంచి సంగారెడ్డిజిల్లా అమీన్పర్లో నివాసం ఉంటున్నారు. కృష్ణవేణి డీసీసీబీ బ్యాంకులో అసిస్టెంట్ మేనేజర్ కోహిర్ బ్రాంచ్లో పని చేస్తోంది. వెంకట బ్రహ్మయ్య రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. కాగా, భార్యపై బ్రహ్మయ్య కొంతకాలంగా అనుమానం పెం చుకున్నాడు. ఈ నేపథ్యంలోనే ఆదివారం ఉదయం ఇరువురి మధ్య ఘర్షణ చోటు చేసుకోవడంతో వెంకట బ్రహ్మయ్య బ్యాట్తో భార్యను కొట్టాడు. దీంతో ఆమె అక్క డికక్కడే మృతి చెందింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ సమాచారం తెలుసు కున్న పోలీసులు కృష్ణవేణి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం పటాన్చెరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# తృటిలో తప్పిన ప్రమాదం

## విద్యుత్ స్తంభం ని ఢీకొన్న సిమెంట్ లారీ

**తొవ్వ, ప్రతినిధి, ఇబ్రహీంపట్నం, నవంబర్ 9**

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ఆదివారం ఘోర ప్రమాదం తృటిలో తప్పింది భారీ సిమెంటు లారీ కరెంటు స్తంభము డీ కొట్టడం తో విరిగి రోడ్డుపై పడి విద్యుత్ ప్రవాహం చుట్టుపక్కల వున్న ఇండ్లలోకి వచ్చింది లారీ డ్రైవర్ నిర్లక్ష్యం మూలాన ఇంత పెద్ద ప్రమాదం జరిగింది అతడు స్తంభానికి గుద్ది జరిగినది అతని పట్టుకొని తగిన చర్య తీసుకోవాల్సిందిగా ప్రజాసంఘాల నాయకుడు భాస్కర్ ప్రజలు ప్రజా గళం భూపాల్ విన్నవించారు మెయిన్ రోడ్డు పిసి తండా నారాయణపురం చౌటుప్పల్ పోయే రోడ్డు తాగి ఇలాంటి బండ్లు నడుపుతే ప్రాణ నష్టం





జరుగుతది కాబట్టి అజాగ్రత్తగా జరిగే డ్రైవర్ల మీద ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చూసుకోవలసిందిగా ప్రజాసంఘాల అధ్యక్షుడు కంబాలపల్లి భాస్కరు తెలిపినారు తక్షణమే విద్యుత్ శాఖ అధికారులు ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యంగా నడిపి డ్రైవర్ల మీద తగు చర్య తీసుకోవాలి ఆర్టీవో గాని బండి ఎక్కేటప్పుడు ఓనర్లు గాని ట్రాన్స్పోర్ట్ ఓనర్ గాని వాళ్లకు చెక్ చేసిన తర్వాతనే లారీని పంపియాలి. ప్రమాదానికి గురిచేసిన లారీ నెంబర్ రాఘవేంద్ర వైట్ లేజర్ టిఎస్ 29 టి ఏ 96జీరో ఎయిట్ నైన్ఈరోజు ఆరుట్ల గ్రామంలో జరిగినటువంటి స్తంభం ఏదైతే అజాగ్రత్తగా నడిపినటువంటి వ్యక్తి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అక్కడున్న ప్రజలు ప్రజాగళం కోరుకున్నారు మంకు శ్రీనివాస్ చీమర్ల భాస్కర్ మంకు నరసింహా అనంతల శ్రీకాంత్ పంది వెంకటేష్ నూకం మల్లేష్ ప్రజా గళం భూపాల్ పాల్గొన్నారు

# ఘనంగా మాజీ ఎంపీపీ వెంకట్ లాల్ జన్మదిన వేడుకలు

తొవ్వ, గార్ల నవంబర్ 09 బీ



ప్రజా సేవ పట్ల అంకితభావం కలిగి,సమాజ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేసిన ప్రముఖ నాయకుడు మాజీ ఎంపీపీ మాళోత్ వెంకట్ లాల్ జన్మదినాన్ని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు.మాళోత్ వెంకట్ లాల్ తమ ప్రజాసేవా పయనంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, గ్రామీణ ప్రాంతాల పురోగతికి నిరంతరం కృషి చేశారు.ప్రజల సమస్యలను వినిపిస్తూ వాటి పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండడం ద్వారా ప్రజల గుండెల్లో స్థానం సంపాదించారు. గార్ల మండలంలో పార్టీలకు అతీతంగా అందరూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అన్ని రాజకీయ పార్టీ నాయకులు,ఆయన అభిమానులు, సహచరులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.వెంకట్ లాల్ ఆరోగ్యంగా,ఆనందంగా ఉండి, మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షించారు.

# పేద ప్రజలకు చేరువలో శ్రీ రామ హాస్పిటల్,

### నాణ్యమైన వైద్య సేవలు రోగులకు అందిస్తున్న

### తక్కువ ఖరీదులో మెరుగైన వైద్య సేవలు

### డాక్టర్ ప్రవీణ్ నాయక్ ఎండి జనరల్ మెడిసిన్, ఎమర్జెన్సీ వైద్య సేవలు,

**తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి నవంబర్ 9,**



పేద ప్రజలకు శ్రీ రామ హాస్పిటల్ మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ప్రజల ఆదరణ పొందుతుందని డాక్టర్ ప్రవీణ్ నాయక్ ఎండి జనరల్ మెడిసిన్ అన్నారు. ఆదివారం మండలంలోని గ్రామంలో ఫ్రీ క్యాంపు నిర్వహించి పేద ప్రజలకు అవసరమైన పరీక్షలు చేసి మందులు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. క్రానిక్ డిసీజ్ మొండి రోగాలు ఉన్నవారికి హాస్పటల్లో సగం చార్జికే వైద్యం చేస్తామని క్యాంపుకు వచ్చిన పేషెంట్లకు చెప్పినట్లు ఆయన తెలిపారు. శ్రీ రామ హాస్పిటల్ లో అన్ని రకాల వైద్య సేవలు పేషంట్లకు అందుతాయి అని తెలిపారు. ప్రతి ఆదివారం పలు గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి పేద ప్రజలకు పరీక్షలు చేసి మందులు కూడా ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట మెడికల్ సిబ్బంది ల్యాబ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# నూతన వదూవరులను ఆశీర్వదించిన మోకుదెబ్బ రమేష్ గౌడ్ .

**నర్సంపేట, నవంబర్ 09, తొవ్వ న్యూస్:**



వరంగల్ జిల్లా గోపా నాయకులు తాళ్లపెల్లి సంధ్య -ప్రకాష్ గౌడ్ దంపతులకు చెందిన కుమారుడు శ్రీ పూజ -సాయి భరత్ గౌడ్ ల వివాహ రిసెప్షన్ ఆదివారం జరిగింది. ఈ రిసెప్షన్ కార్యక్రమానికి గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరై నూతన వదూ వరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏసీపీ కె.నాగయ్య గౌడ్, సీఐ శ్రీనివాస్ గౌడ్,కోల రాజేష్ గౌడ్, తాబెటి వెంకట్ గౌడ్, గట్టు జీవన్ గౌడ్, రామగోని సుధాకర్ గౌడ్, ఆరెల్లి శ్రీనివాస్ గౌడ్, జక్కుల మధు గౌడ్,పెరుమాండ్ల శ్రీ రామ్ గౌడ్,పోశాల పద్మ -స్వామి గౌడ్,డా.బొమ్మెర కుమారస్వామి గౌడ్,వళ్ళాల జగన్ గౌడ్, దొమ్మటి శ్రీ కాంత్ గౌడ్, రామగోని రంజిత్ గౌడ్, అనంతుల శ్రీధర్ గౌడ్, చిర్ర ఉపేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కీర్య తండా గ్రామ లంబాడీ జేఏసీ నూతన కమిటీ ఎన్నిక.

## అధ్యక్షులుగా గుగులోతు కిషన్ నాయక్.

ఖానాపురం నవంబర్ 09, తొవ్వ న్యూస్:



ఖానాపురం మండలంలోని నర్సంపేట నియోజకవర్గ లంబాడి జేఏసీ కన్వీనర్ డాక్టర్ జాటోత్ ఉదయ్ సింగ్ నాయక్ ఆదేశానుసారంగా ఖానాపురం మండల లంబాడి జేఏసీ కమిటీ అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్,లంబాడి మండల సలహాదారులు నాయకులు జాటోత్ బాలు నాయక్,బాధవత్ బాలకిషన్,జాటోత్ సదర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో కీర్య తండా గ్రామంలోని లంబాడి జేఏసీ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. గ్రామ కమిటీ అధ్యక్షులుగా గుగులోతు కిషన్ నాయక్,ఉప అధ్యక్షులు బానోతు రాజు నాయక్, కో కన్వినర్ నునవత్ యాకుబ్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహా దారులు బాధవత్ హ్యాట్య నాయక్, బానోతు రమేష్ నాయక్,బానోతు రఘు నాయక్,బోడ హర్ష నాయక్, బోడ సురేష్ నాయక్ బానోతు బాబు నాయక్,నునవత్ కిషన్ నాయక్,బాధవత్ భద్రు నాయక్, అజ్మీరా ఈర్య నాయక్,బాధవత్ రవి నాయక్,బాధవత్ ఆలు నాయక్,బోడ రవి నాయక్,గుగులోతు యాకుబ్ నాయక్,స్వామి నాయక్,భద్రు నాయక్,బాధవత్ భద్ర నాయక్,అజ్మీరా రామ్య నాయక్,రాజు నాయక్ తండా వాసులు పాల్గొన్నారు.

# శ్రీ వినాయక యూత్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

## అధ్యక్షులుగా నారబోయిన రమేష్

## ప్రధాన కార్యదర్శిగా మేకల సురేష్



కేసముద్రం,నవంబర్ 9, తొవ్వ:

కేసముద్రం మున్సిపాలిటీ కేసముద్రం విలేజ్ లో ఆదివారం గత 17 సంవత్సరాల క్రితం 30 మంది సభ్యులు కలిసి ఐక్యతతో నిర్ణయం తీసుకొని 2007 అక్టోబర్ 1న ఏర్పాటు చేసుకున్న శ్రీ వినాయక యూత్ అసోసియేషన్ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి నూతన కమిటీని ఎన్నుకుంటున్న సందర్భంగా ఈరోజు శ్రీ వినాయక యూత్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ నూతన కమిటీ అధ్యక్షునిగా నారబోయిన రమేష్, ప్రధాన కార్యదర్శిగా మేకల సురేష్,గౌరవ అధ్యక్షులుగా చింతనూరి సతీష్, ఉపాధ్యక్షులుగా డొనికల రాజు, కోశాధికారిగా వెన్ను బిక్షపతి,గౌరవ సలహాదారులుగా కీర్తి రజిని,ఎస్.కె రహమాన్, కార్యవర్గ సభ్యులుగా ఎండి యాకూబ్ పాషా, ఎండి అయూబ్ లను సంఘ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు రమేష్ ప్రధాన కార్యదర్శి మేకల సురేష్లు మాట్లాడుతూ... గత 17 సంవత్సరాలుగా దినదినాభివృద్ధి చెందుతున్న ఈ వినాయక సంఘం యూత్ అసోసియేషన్ ముందుకు వెళ్లడానికి సంఘం యొక్క అభివృద్ధికి ఇంకా ఎన్నో కార్యక్రమాలను చేపట్టి ఈ సంఘాన్ని అందరికీ ఆదర్శవంతంగా నిలిచే విధంగా ఉన్నత స్థానంలో ఉంచడానికి కృషి చేస్తూ మా యొక్క సహాయ సహకారాలు ఎల్లవేళలా వినాయక యూత్ అసోసియేషన్ కి ఉంటుందని మా ఎన్నికలకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్క సంఘ సభ్యునికి నూతన కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు అల్వాల కుమార్,జవ్వాజి బిక్షపతి,మేకల వెంకన్న, సముద్రాల మల్లయ్య, సుదగాని సతీష్,ఎండి మహమ్మద్,బోడ వీరన్న, ఎండి గుంశావళి, అమీర్,సాదిక్, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

తొవ్వ ప్రాంతీయం, జాతీయం WWW.THOVVA NEWS.COM

# చలమల్ల శ్రీనివాస్ కుటుంబానికి సిరిపురం బిజెపి గ్రామ శాఖ తరుపున ఆర్థిక సహాయం



యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: నవంబర్ 9

ఇటీవల చల్లమల్ల శ్రీనివాస్ ఆకస్మికంగా మరణించిన వార్త తీవ్ర విషాదాన్ని కలిగించింది. ఈ దురదృష్టకర సందర్భంలో, కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని నింపుతూ వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ సానుభూతి తెలియజేస్తు కుటుంబ సభ్యులకు బిజెపి కార్యకర్తలు అభిమానులు పోగుచేసిన 43100/-రూపాయల నగదును బిజెపి సీనియర్ నాయకులు ఏళ్ళ సంజీవరెడ్డి , మునిపంపుల మాజీ ఎంపిటీసీ,పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ రామన్నపేట కన్నెకంటి వెంకటేశ్వరాచారి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జెల్ల లక్ష్మీనారాయణ,రాపోలు విశ్వనాథం,బడుగు యాదగిరి(అద్వానీ),గుంటోజు కృష్ణమాచారి,అప్పం మురళి,పొట్టబత్తుల వెంకటేష్,అందె నాగమల్లేశ్వరరావు,చల్లమల్ల మల్లేష్,చలమల్ల సత్యనారాయణ,చలమల్ల గణేష్,చలమల్ల నరేష్,తుమ్మోజు రాజు తదితరులు పాల్గొన్నారు.

# మత రాజకీయాలను తిప్పికొట్టాలి..

## సిపిఎం రాష్ట్ర నాయకులు బండారు రమేష్




యాదాద్రి జిల్లా :వలిగొండ: తొవ్వ ప్రతినిధి: నవంబర్ 9

మతం పేరుతో రాజకీయాలు చేస్తూ ప్రజల్లో అనైక్యత సృష్టిస్తున్న మత రాజకీయాలను తిప్పి కొట్టాలని సిపిఎం రాష్ట్ర నాయకులు బండారు రమేష్ పిలుపునిచ్చారు ఆదివారం రోజున సంగెం ప్రజానాట్యమండలి జిల్లా స్థాయి సాంస్కృతిక వైజ్ఞానిక శిక్షణ తరగతుల కు ముఖ్యఅతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో మత స్వేచ్ఛ ప్రతి పౌరునికి ఉందని కానీ దాన్ని రాజకీయాలకు వాడుకోకూడదని చెప్తున్నప్పటికీ దేశానికి పాలకులుగా ఉన్న బిజెపి మతం పేరుతో దేశంలో ప్రజల మధ్యన ఉద్రిక్తతలు సృష్టిస్తుందని అన్నారు. మతం వేరని రాజకీయాలు వేరని దృష్టిని మర్చిపోయి పాలకులుగా ఉన్న వారే మతాన్ని రాజకీయాలకు ముడి పెట్టడం దుర్మార్గమని అన్నారు.మతం పేరుతో రాజకీయాలు చేస్తున్న రాజకీయ పార్టీల విధానాలను ప్రజలు అర్థం చేసుకోవడంతో పాటు దాన్ని ఓడించడమే ఏకైక కర్తవ్యమని ఆయన పిలుపునిచ్చారు. ఈ క్లాసులకు ప్రిన్సిపాల్ గా దేశపాక రవి వ్యవహరించగా, ఈ శిక్షణా తరగతుల్లో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటిపాక శివ, ఈర్లపల్లి ముత్యాలు,సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,సిపిఎం శాఖ కార్యదర్శి భీమనబోయిన జంగయ్య, పిఎన్ఎం జిల్లా మండల నాయకులు, గోషిక కరుణాకర్,గంటేపాక శ్రీకృష్ణ,మేడి ముకుంద,రాధారపు మల్లేశం, రుద్రపల్లి రామలింగం,ఏటెల్లి నరసింహ,ఎర్ర వెంకటేశం,తదితరులు పాల్గొన్నారు.

# పింకు డైరీలో రాసి పెట్టుకుంటాం. అధికారంలోకి రాగానే ఎవరిని వదిలిపెట్టం.

## -మాజీ ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ నాయక్.

బయ్యారం,తొవ్వ,నవంబర్ 9.






రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ నాయకులపై కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టడం వారిని ఇబ్బందులకు గురి చేయడం, ఎవరెవరు ఏమి చేస్తున్నారో పింకు డైరీలో రాసి పెట్టుకుంటున్నామని ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అందరి లెక్కలు తేలుస్తామని మాజీ ఎమ్మెల్యే ఇల్లందు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి నాయకులు బానోత్ హరిప్రియ నాయక్ అన్నారు. మండలంలోని గౌరారం గ్రామపంచాయతీ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాతా గణేష్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే పాల్గొని గ్రామంలోని ఇతర పార్టీల నుండి సుమారుగా 65 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతుందని ఆరోపించారు. మండలంలో సొంత పార్టీ నాయకులపైనే దాడులు జరిగితే ఎమ్మెల్యే స్పందించలేని పరిస్థితుల్లో ఉన్నారని కాంగ్రెస్ పార్టీ అంటేనే రౌడీల పార్టీ అని ఆరోపించారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని,కాంగ్రెస్ పాలనలో గ్రామ పరిపాలన కూడా కుంటుపడిందని, మౌళిక వసతులు,వీధిలైట్లు కూడా పెట్టలేని దుస్థితిలో ప్రభుత్వ పాలన ఉన్నదని అన్నారు. మండలంలో ప్రశ్నిస్తే దాడులు చేయడం పరిపాటిగా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ అంగోత్ బిందు గంగుల సత్యనారాయణ,మురళీకృష్ణ,లక్ష్మణ్ నాయక్,వజ్జా భద్రయ్య, రావూరి శరత్, రేపాకుల వెంకన్న,జరుపుల శ్రీను,జగన్,తదితరులు పాల్గొన్నారు.



# బడులు, బస్టాండ్ల వద్ద కుక్కల అంశంపై పాల్వంచ కార్టూన్




తొవ్వ ముచ్చట్లు

బడులు, బస్టాండ్ల వద్ద కుక్కల వద్ద తీవ్రంగా ఉన్న కుక్కల సమస్యకు పరిష్కారం చూపుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సందర్భంగా మరో సమస్యను ( కోతులు ) కూడా ఎత్తి చూపుతూ రామన్నపేట మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త, కవి, ఉపాధ్యాయుడు, కార్టూనిస్టు పాల్వంచ హరికిషన్ వేసిన కార్టూన్ ఆలోచింపజేసేదిగా ఉంది. ముఖ్యమైన ప్రాంతాలైన బడులు, బస్టాండులు, రైల్వేస్టేషన్లు, ఆట సలాలు తదితర జనావాస ప్రాంతాలలో కుక్కలను, నిబంధనల ప్రకారం కట్టడి చేయాలని సుప్రీం కోర్టు అన్ని రాష్ట్రాలకు ఆర్డర్ వేయడం మంచి నిర్ణయమని హరికిషన్ అన్నారు. అదే విధంగా తెలంగాణ లోని అన్ని ప్రాంతాలలో కుక్కల సమస్యతో పాటు కోతుల సమస్య కూడా తీవ్రంగా ఉందని ఆ సమస్యకు కూడా నిబందనల ప్రకారం పరిష్కారం చూపాలని ఈ వ్యంగ్య చిత్రం ద్వారా కోరుతున్నానని సహృదయంతో కోర్టులు ప్రభుత్వాలు తగిన నిర్ణయం తీసుకోవాలని పర్యావరణ పరిరక్షణలో ఇది కూడా సముచితమైన అంశంగా చూడాలని హరికిషన్ కోరారు.



# ఎస్ ఆర్ నగర్ సమస్యలు పరిష్కరించండి

## మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి

తొవ్వ,నవంబర్ 9.



మహబూబాబాద్ హస్తినాపురం ఎస్ఆర్ నగర్ కాలనీలో పలు రోడ్డు సమస్యలు కరువు సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసులు మున్సిపల్ అధికారులను కోరారు. శనివారం కాలనీ కోడలు సమావేశమై వారు మాట్లాడుతూ వర్షం వస్తే రోడ్లు అధ్వారంగా తయారవుతున్నాయని గుంతలు పడి ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లే పరిస్థితి లేకుండా పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కొత్త బజారు నుండి వచ్చే వచ్చే వరద నీరు ఎస్ ఆర్ నగర్ కాలనీ హర్షణ పురం కాలనీలో ఇళ్ల చుట్టూ చేరి రాకపోకలకు అంతరాయం జరుగుతొందని, కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. ఇప్పటికైనా కాలనీవాసుల ఇబ్బందులను గమనించి మున్సిపల్ అధికారులు ప్రజాప్రతినిధులు ఎస్ ఆర్ నగర్ కాలనీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కాలనీవాసులు ఇబ్బందులు తొలగించేలా వరద నీటి బారినుండి కాపాడి, కాలనీలో రోడ్ల సౌకర్యం కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కాలనీవాసులు వాంకడోత్ రమేష్, మురళీధర్, ఏనుగు తల ఉప్పలయ్య, బాణాల శ్రీను, వరుణ్, సఫావట్ యాదగిరి, బద్రు తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 26న హలో మాల.. ఛలో ఢిల్లీ కార్యక్రమానికి మాలలు తరలి రావాలి

## జాతీయ మాల మహానాడు జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్



తొవ్వ, నెల్లికుదురు, నవంబర్ 09:

జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో ఈనెల 26న దేశ రాజధాని ఢిల్లీలో జరుప తలపెట్టిన హలో మాల చలో ఢిల్లీ ధర్నా కార్యక్రమానికి తరలిరావాలని జాతీయ కార్యదర్శి యశోద భాస్కర్ మాలలకు పిలుపునిచ్చారు ఆదివారంమండలం కేంద్రంలో జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా అధ్యక్షులు చిట్టిమల్ల మహేష్ కలిసి ఆయనమాట్లాడుతూ.భారత పార్లమెంట్ కు డా,,బీ.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలని, అసంఖ్య బద్ధంగా చేసిన ఎస్సీ వర్గీకరణ రద్దు చేసి ఎస్సీ రిజర్వేషన్ శాతాన్ని 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే మాలల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. మాలలంతా ఐక్యంగా కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా కోశాధికారి సంద అనిల్, జిల్లా నాయకులు ఆశోద యాకూబ్, పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి ఎన్నమాల రాకేష్, అద్దంకి యువసేన మండల అధ్యక్షులు బాణాల సంజీవ, మండల ఉపాధ్యక్షులు మయ్య రాంబాబు ,సీనియర్ నాయకులు బేతమల్ల వెంకటయ్య, మయ్య వెంకన్న, రామచంద్రు, గార సమ్మయ్య, గార ఉపేందర్, గార వెంకన్న, బెతమల్ల రమణ, మయ్య యాకయ్య, గార సాయిలు, మయ్య సిద్దార్థతదితరులు పాల్గొన్నారు.